ఎన్ సీఆర్ సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కలవగుంట భరత్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జాతీయ వినియోగదారులు హక్కుల కమిషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రముఖ సంఘ సేవకులు, తొట్టంబేడు మండల యువనేత కలవగుంట భరత్ రెడ్డిని నియమించారు. విజయవాడ నగరం గాంధీనగర్ లోని అన్నపూర్ణదేవి వీధిలో గల ఓ ప్రైవేటు పంక్షన్ హాలులో శనివారం జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వేడుకల్లో ఆ కమిషన్ ప్రధాన న్యాయమూర్తి సూర్యభాస్కరం చేతుల మీదుగా ఈ నియామక పత్రం అందుకున్నారు. ఈ వేడుకలకు గజల్ శ్రీనివాస్, సినీనటులు గీతం రఘు, సుప్రీంకోర్టు న్యాయవాది విల్లా దొరబాబు వంటి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ వేడుకల సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డికి ఎంతో కీలకమైన ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగిస్తూ నియామక పత్రం అందజేశారు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ (ఎన్ సీఆర్ సి) వారు వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా తనదైన శైలిలో విస్తృతంగా పనిచేస్తున్న సంగతి మనకు తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ లో కూడా ఎన్ సీఆర్ సీ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ సేవలు మరింత విస్తృతం చేసేందుకు ఎన్ సీఆర్ సీ కంకణం కట్టుకుంది. ఇందులో భాగంగా ఏపీలో నూతన కమిటీ నియమించిది. ఎంతో ప్రాధాన్యత గల ఈ కమిటీలో ఎంతో కీలకమైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతలు యువకులైన కలవగుంట భరత్ రెడ్డికి అప్పగించారు. ఈయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగనున్నారు. కలవగుంట భరత్ రెడ్డి మొదటి నుంచి సేవా భావం కలిగిన వ్యక్తి అన్న సంగతి అందరికీ తెలిసిందే. ఈయన తొట్టంబేడు మండల పరిధిలో నిత్యం సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి ప్రతి గ్రామంలో క్రికెట్ కిట్లు అందజేశారు. రాంబట్లపల్లె వద్ద ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేశారు. ఆ విగ్రహం చుట్టూ ప్రస్తుతం సొబగులు దిద్దుతున్నారు. ప్రహరీ, ప్రత్యేక ముఖద్వారం, టైల్స్ వేయించారు. ఇక మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతి యేటా ఉచితంగా నోటు పుస్తకాలు, విద్యా సామాగ్రి అందచేస్తున్నారు. పేద విద్యార్థుల చదువు కోసం ఆర్థిక సాయం కూడా చేస్తుంటారు. ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తున్నారు. కాసరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌళిక వసతులు కల్పనకు ఈయన సొంత నిధులు వెచ్చించారు. ఇలా ఎన్నో రకాల సేవలు అందిస్తున్నారు. ఈయన సేవాభావం గుర్తించిన జాతీయ వినియోగదారులు హక్కుల కమిషన్ వారు కలవగుంట భరత్ రెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి మాట్లాడుతూ... వినియోగ దారుల హక్కులు పరిరక్షించడానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ పదవితో తనకు మరిన్ని బాధ్యతలు పెరిగాయన్నారు. ఈ పదవి ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు చేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. కాగా కలవగుంట భరత్ రెడ్డికి ఎన్ సీఆర్ సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేయడంతో పాటు ఆయన్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వ్యవస్థాపక జాతీయ ఛైర్మన్ ఎంవీఎల్ నాగేశ్వరరావు, ఏపీ ఛైర్మన్ బల్లా శ్రీనివాస్, డిప్యూటీ ఛైర్మన్ యలంపాటి. కోటేశ్వరబాబు తదితరులు పాల్గొన్నారు.

భక్తిసాగరంలో ముంచెత్తినబాలకాండ అఖండ పారాయణం

విశాలాంధ్ర-తిరుపతి: ప్రపంచంలోని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై ఆదివారం ఉదయం 8.30 నుండి 10.30 గంటల వరకు జరిగిన 14వ విడత బాలకాండ అఖండ పారాయణం భక్తిసాగరంలో ముంచెత్తింది. శ్రీ హనుమత్ సమేత సీతారామలక్ష్మణుల ఉత్సవమూర్తుల సమక్షంలో కార్యక్రమం ఆద్యంతం రామనామస్మరణతో సాగింది.ఇందులో 66 నుండి 70 సర్గల వరకు గల 134 శ్లోకాలను పారాయణం చేశారు. యోగవాసిష్టం - ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు పారాయణం చేశారు. వేద పండితులు అఖండ పారాయణం చేయగా పలువురు భక్తులు భక్తిభావంతో వారిని అనుసరించి శ్లోక పారాయణం చేశారు. ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఆచార్యులు ఆచార్య ప్రవా రామకృష్ణ సోమయాజి, ధర్మగిరి వేద పాఠశాల పండితులు శ్రీ కె.రామానుజాచార్యులు, శ్రీ పివిఎన్ఎన్.మారుతి శ్లోక పారాయణం చేశారు. అఖండ పారాయణంలో ధర్మగిరి వేద పాఠశాల, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఎస్వీ ఉన్నత వేద అధ్యయన సంస్థకు చెందిన వేద పారాయణ దారులు, రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయానికి చెందిన పండితులు పాల్గొన్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు శ్రీ గురజాడ మధుసూదనరావు బృందం కార్యక్రమం మొదట్లో "రాముడు నడిచిన వేళ హనుమంతుడు వెతకాల చివర్లో "శ్రీ హనుమ జయ హనుమ.." భజన కీర్తనలను వీనులవిందుగా ఆలపించారు.ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు, పండితులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రాచీన లైట్ హౌస్ ' ముక్కుకొండ '

కొన్నేళ్ల క్రితం ఈ కొండపై వెలిగిన దీపమే సముద్రపు పడవలకు దిక్సూచి

విశాలాంధ్ర - నగరి : పుత్తూరు , నగరి మండలాల నడమ ముక్కు కొండ ఉంది. పడుకున్న మనిషి ముక్కు ఆకారంలో ఉండటంతో ఈ కొండకు ఈ పేరు వచ్చిందని నానుడి. పూర్వం ఈ కొండపై వెలిగే దీపం సముద్రంలో ప్రయాణించే షిప్పులకు మార్గదర్శిగా ఉండేది. సముద్ర మట్టానికి 855 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ కొండ వంద కిలోమీటర్ల దూరం వరకు కనబడుతుంది. కార్వేటినగరం రాజుల పాలనా కాలంలో ఈస్టిండియా కంపెనీ వారు అభ్యర్థన మేరకు ఈ కొండ శిఖరంపై దీపం వెలిగించడానికి అంగీకరించారు. దీని కొరకు కొండశిఖరంపై ఒక అఖండాన్ని ఏర్పాటు చేశారు. ఒక టన్ను కొయ్యలు వేసి నిప్పంటించగా అది దూరపు ప్రాంతాలనుంచి చూసేవారికి చిన్న దీపంలా కనిపించేది. ఇలా ముక్కుకొండపై వెలిగే దీపం సముద్రంలో ప్రయాణించే షిప్పులకు దారిచూపే లైట్ హౌస్‌గా మారింది. బంగాళా ఖాతంలో మద్రాసుకు వచ్చే షిప్పులు ఈ కొండపై వెలుతురు ఆధారంగా పోర్టుకు చేరుకునేవి. ఈ పనిని చేయడానికి కార్వేటినగరం రాజులు జంగమ కులానికి చెందిన చెంచులు అనే వారిని నియమించి వీరికి కొండ క్రింద కొంత భూమిని కేటాయించారు. చెన్నై హార్బరులో లైట్ హౌస్ నిర్మించిన పిదప కొండపై షిప్పులకోసం దీపం వెలిగించడాన్ని ఆపేశారు. ప్రస్తుతం షిప్పులకోసం దీపం వెలిగించక పోయినా ప్రతి చిత్రాపౌర్ణమికి వెలిగిస్తారు. ఈ కొండ కారణంగానే కొండకు ఒక వైపున ఉన్న నగరికి ఆ పేరు వచ్చిందని పూర్వీకులు చెబుతారు. నగరి అన్న పేరులోని ' న ' అన్న అక్షరం నాశికను సూచిస్తే, గిరి అన్నపదం కొండను సూచిస్తుందని నగరి అంటే ముక్కు కొండ అని అర్థం వస్తుందని కూడా అంటారు. ఈ కొండపైకి వెళ్లడం సాహసంతో కూడుకున్న పని. కొండ అంచునుంచి శిఖరాన్ని చేరడానికి సుమారు 8 గంటల సమయం పడుతుంది. కొండ శిఖరానికి దారి తెలిసిన వ్యక్తిని గైడ్ తీసుకొనే కొండపైకి వెళ్లాలి . లేకుంటే వెళ్లడం కష్టమే. గైడ్లు కొండపైకి వెళ్లే దారిని గుర్తించడానికి అక్కడక్కడా రాళు పేర్చుకొని వెళ్తారు. వాటి ఆధారంగా వారు శిఖరం పైకి తీసుకెళతారు. వెళ్లే దారి పూర్తిగా రాళ్లతోను, ముళ్లకంపలతోను, బోదలతోను నిండి చిట్టడవిలా ఉంటుంది. కొండ శిఖరంపైన గగన వినాయక స్వామిని విగ్రహం ఉంటుంది. వెళ్లే దారిలో ఆదిశేషు ఆకారంలో ఉన్న బండ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. కొండపై నుంచిప్రకతి ఆహ్లాదభరితంగా ఉంటుంది. సీతాదేవిని వెతుకుతూ వచ్చిన హనుమంతుడు. కొండపై ఉన్న గగన వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించాడని, పౌర్ణమి రోజున కొండపై దీపం వెలిగిస్తే హనుమంతుడు వచ్చి ఆశీర్వదిస్తాడని స్థానికుల నమ్మకం. దీపం వెలిగే రోజున కొండవైపు చూస్తూ భగవంతుని ప్రార్థించుకుంటారు. చారిత్రక ప్రసిద్ధిగాంచిన ఈ కొండపైకి ఆంధ్రప్రదేశం టూరిజం వారు ట్రెక్కింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి కొండ విశేషాలను వెలుగులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

తూర్పున విజృంభిస్తున్న డెంగ్యూ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తూర్పు మండలాల్లో ఇటీవల కాలంలో డెంగ్యూ జ్వరం విజృంభిస్తోంది. కరోనా ప్రమాద ఘటికలు మళ్లీ మోగుతున్న వేళ డెంగ్యూ కోరలు చాస్తుండటంతో జనం భయందోళనకు గురవుతున్నారు. ప్రైవేటు ఆస్పత్రుల వారు చేసిన పరీక్షల్లో డెంగ్యూ జ్వరం అని తేలినా.. ప్రభుత్వ ఆస్పత్రుల వారు మాత్రం కాదంటున్నారు. ఇలా వారు ఎందుకు చెప్పాల్సి వస్తోందో అర్థం కావడం లేదు. కేసులు కప్పి పుచ్చడం వలన పేదల ప్రాణాల మీదకు వచ్చే అవకాశం ఉంది. తూర్పు మండలాల్లో ఇటీవల కాలంలో జోరు వానలు కురుస్తున్నాయి. ఒకవైపు ఈశాన్య రుతు పవనాలు... మరోవైపు బంగాళాఖాతంలో ఏర్పడుతున్న అల్పపీడనాల ప్రభావంతో ఇక్కడ ఎడతెరిపి లేని వారు కురుస్తున్నాయి. ఈ కారణంగా వాతావరణంలో మార్పులు ఏర్పడి ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా వైరల్ జ్వరాలు ఎక్కువయ్యాయి. ఏ ఆస్పత్రికి వెళ్లినా జ్వర పీడితులే. వైరల్ జ్వరాలతో పాటు తొట్టంబేడు మండలంలో క్వారీలు ఉన్న పరిసర గ్రామాల్లో మలేరియా జ్వరాలు సోకుతున్నాయి. ఈ జ్వరాలతో జనం పెద్దగా భయపడలేదు. అయితే డెంగ్యూ జ్వరం విజృంభిస్తుండటంతో జనం తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణం దర్గామిట్ట ప్రాంతంలో నివాసం ఉండే ఓ వివాహిత డెంగ్యూ బారిన పడింది. ప్రస్తుతం ఆమె శ్రీకాళహస్తి పట్టణం బీపీ అగ్రహారం ప్రాంతంలో గల ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెకు ప్లేట్ లెట్స్ తగ్గి పోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు. ఇక శ్రీకాళహస్తి పట్టణం చెన్నై రోడ్డులో ధర్మరాజస్వామి ఆలయం సమీపంలో నివాసం ఉండే ఓ బాలిక ఇటీవల డెంగ్యూ బారిన పడింది. ఇక్కడ ఆ బాలికకు జ్వరం బాగు కాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది చెన్నైలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు. ఆ ప్రముఖ ఆస్పత్రి వారు ఆ బాలిక డెంగ్యూ బారిన పడ్డట్లు నిర్ధారించారు. ఆ ఆస్పత్రిలో ఆ బాలిక వైద్యం కోసం రూ.1.10లక్షలు ఖర్చు చేశారు. ఇందుకోసం వారు ఎంతో కష్టించాల్సి వచ్చింది. ఇక తొట్టంబేడు మండలం బోనుపల్లె గ్రామానికి చెందిన ఓ వివాహిత డెంగ్యూ బారిన పడింది. ఆమెకు శ్రీకాళహస్తిలో వైద్యం చేయించినా ఆరోగ్యం కుదుట పడలేదు. దీంతో వారు తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు. అక్కడ ఆమె సుమారు 20రోజులు చికిత్స పొందింది. వారం రోజుల కిందట ఆమె ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయింది. ఇక బుచ్చినాయుడుకండ్రిగ మండలం కనమనంబేడులో కొందరు డెంగ్యూ బారిన పడ్డారు. డెంగీ బారిన పడిన ఓ బాలుని కుటుంబ సభ్యులు నాయుడుపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్సలు చేయించారు. ఇదే గ్రామంలో ప్రస్తుతం మరి కొందరు కూడా డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఇలాంటి కేసులు తూర్పు మండలాల్లో చాలానే ఉన్నాయని చెబుతున్నారు.

భయాందోళనలో జనం
కేసులు లేవంటున్న వైద్య ఆరోగ్యశాఖ

అంగీకరించని వైద్య ఆరోగ్యశాఖ

శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, కేవీబీపురం, బుచ్చినాయుడ ుకండ్రిగ తదితర మండలాల్లో డెంగ్యూ కేసులు బయట పడుతున్నప్పటికీ వైద్య ఆరోగ్యశాఖ వారు అంగీకరించడం లేదు. ప్రముఖ ప్రైవేటు ఆస్పత్రులు పరీక్షల ద్వారా నిర్ధారించినా వీరు మాత్రం అబద్ధం అంటు న్నారు. ఈ మండలాల్లో డెంగ్యూ లేదని చెబుతున్నారు. వీరు ఇలా ఎందు కు చెప్పాల్సి వస్తోందో అర్థం కావడం లేదు. వైద్య ఆరోగ్యశాఖ వారు ఉద్దేశ్య పూర్వకంగా ఇలా చెబుతున్నారనే విమర్శ వస్తోంది. డెంగ్యూ కేసులు ఉన్నాయంటే ఉన్నతాధికారుల నుంచి తమకు ఒత్తిడి వస్తుందనే ఉద్దేశ్యంతో ఇలా చెబుతున్నారని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

కొవిడ్ మళ్లీ విజృంభిస్తున్న వేళ...

జనవరి నుంచి మళ్లీ కొవిడ్ విజృంభించే అవకాశం ఉందని ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరికలు చేసింది. ఒమిక్రాన్ బీఎఫ్-7 అనే వేరి యంట్ ఇప్పటికే గుజరాత్, ఒడిశా రాష్ట్రాల్లో బయట పడింది. అతి వేగం గా వ్యాప్తి చెందే లక్షణం ఉన్న ఈవైరస్‌తో జనం భయపడి పోతు న్నారు. ఇదే సమయంలో డెంగ్యూ కేసులు పెరిగి పోతుండటంతో జనం మరింత ఆందోళనకు గురవుతున్నారు. వైద్య ఆరోగ్యశాఖ వారు ఇకనైనా స్పందించి డెంగ్యూ నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆగని ఇసుక అక్రమ రవాణా

-తగ్గుతున్న నీటి నిల్వలు -ఎండుతున్న పంటలు
-మామూళ్ల మత్తులో రెవెన్యూ అధికారులు - రైతుల పరిస్థితి అగమ్యగోచరం
పూర్వ వైభవం కోల్పోతున్న స్వర్ణముఖి

విశాలాంధ్ర - ఏర్పేడు : ఇసుక అక్రమ రవాణా నానాటికీ పెరిగిపోతోంది.. దీంతో నీటి నిల్వలు తగ్గిపోవడంతో బోర్లు ఎండిపోతున్నాయి. దీంతో పంటలు పండక రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఎడాపెడా ఇసుక తవ్వకాలు చేపట్టడంతో స్వర్ణముఖి పూర్వ వైభవం కోల్పోతోంది. రెవెన్యూ అధికారులు మామూళ్లకు అలవాటు పడటంతో ఇసుక అక్రమ రవాణాను చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు. దీంతో వారి ఆటలకు అడ్డుఅదుపూ లేకుండా పోతోంది.

ఉచిత ఇసుకే స్మగ్లర్లకు బాట

నిర్వీర్యమవుతున్న సువర్ణముఖి ఇసుక ఉచితం అన్న ఒకే ఒక్క మాట స్మగ్లర్లను పెంచిపోషిస్తోంది. ఇసుక ఉచితంతో పాటు వచ్చిన నిబంధనలు ఉన్నా ఎవరూ పట్టించుకోవడంలేదు. ముఖ్యంగా అధికారపార్టీకి చెందినవారే బరితెగించి మరీ ఇసుక తరలిస్తుండడంతో సువర్ణముఖి నదిలో ఇసుకన్నమాట లేకుండా పోయింది. ట్రాక్ట ఎర్రచందనం తరలిస్తే తప్పు ఇసుకతోలితే ఎవరు పట్టించుకోరులే అని ట్రాక్టర్ల యజమానులు సైతం బరితెగించి ఇదీ ఇసుక రాత్రికి రాత్రే తోలేస్తున్నారు.

నిబంధనలు బేఖాతార్ !

ఇసుక ఎక్కడపడితే అక్కడ తీయరాదు... నిర్దేశించిన రీచ్ లలోనే అవసరాలకు అనుగుణంగా తీసుకోవాలి... హద్దులు. దాటించొద్దు.. పైమూడు ముఖ్యమైన నిబంధనలు. అయితే ఈ మూడు నిబంధనలు పూర్తిగా అమలు కాకుండా పోయాయి. అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికంగా తోలుతుండడంతో మిగిలిన పార్టీల వారు భయపడి...భయపడి తమ అవసరాలకు తెచ్చుకుంటున్నారు.

మరో పంటకు నీరు అందేలా లేదు!

అధికారుల అనుమతి అసలులేదు. రీచ్‌లలో కాకుండా ఎక్కడపడితే అక్కడ విచక్షణా రహితంగా ఇసుక తీసేశారు. గతంలోనే జరిగిన ఈ పరిణామంవల్ల నదిలో ఇసుక బదులు గడ్డి పరకలు మొలకెత్తాయి. నీరు నిల్వకుండా పోయింది. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన సబ్ సర్ ఫేస్ డ్యాంలు పూర్తిగా నిర్వీర్య మయ్యాయి. నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న బోర్లకు, బావులకు నీరు చేరలేదు. దీంతో రైతులకు నీటి ఎద్దడి ఏర్పడి కరువు పరిస్థితులు నెలకొన్నాయి. సాగునీరు లేక పోవడంతో మరోపంట పెట్టే ఆలోచనలో రైతులు లేరు.

అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు

'ఇసుక ఉచితం అన్నాక మమ్మల్ని ఎవరు లెక్కపెడుతున్నారు. మా పనులే మాకు అధికం అవుతున్నాయి. ఇసుక ఆపాలంటే మావల్ల అవుతుందా? ఒక ట్రాక్టరు పట్టుకుంటే వెంటనే ఎవరో ఒకరు ఫోన్ చేస్తారు. ఇసుక ఉచితం కాదా? ట్రాక్టరు ఎలా పట్టుకుంటావని... ఈ రైతులు పట్టించుకోరు..మాకంటే పేదోళ్లకు ఫోన్ చేస్తే మేం ఏంచేయాలి..?' ఇదీ అధికారులు ఆవేదన. అందుకే అధికారులు చూసీ చూడకుండా వెళ్లిపోవడానికి ఒక కారణం. దీంతో అటు పోలీసులు, ఇటు రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు, విజిలెన్స్ అధికారులు ఉదాసీనత పాటిస్తున్నారు.

పోరాటం తప్పదేమో?

అవును.. ఇసుక ఉచితం అన్న మాటతో ఇసుకాసురులు బరితెగించడం..అధికారులు పట్టించుకోకపోవడంతో.. సువర్ణముఖి నదిలో ఇసుకమిగలలేదు. దీంతో రైతులు అందరి అధికారులకు వినతులు, ఫొటోలు అందించారు. అయినా పరస్థితి మారలేదు. దీంతో రైతులు నడుం బిగించారు. సర్వోన్నత న్యాయస్థానం ద్వారా ప్రత్యేక మార్పు తీసుకొచ్చేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

ప్రమాదాలకు నిలయంగా మారిన కైగల్ బ్రిడ్జ

వాహనాల వేగవంతంకు అడ్డుకట్టుగా భారీ కేట్లను ఏర్పాటు చేయాలన్న గ్రామస్థులు
బ్రిడ్జ్ సరిహద్దుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్న....మండల కేంద్ర వాహన చోదకులు
పాత బ్రిడ్జ్ కు స్వస్తి పలికి నూతన బ్రిడ్జ్ కు శ్రీకారం చుట్టిన ప్రమాదాలు ముంపు తగ్గలేదు

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని 219 జాతీయ రహదారిలో ఉన్నటువంటి కైగల్ బ్రిడ్జ్ పై ఉదయం ఆరు గంటలకే రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో కర్ణాటక రాష్టానికి చెందిన బెంగళూర్ సిటీ కె ఆర్ పురం వాసి సంగీతా సింగ్ (60),హన్స్ మాన్ సింగ్(28),రతన్ యాదవ్ (26) బైరెడ్డిపల్లి మండలం చప్పిడిపల్లి పంచాయితీ ఇరుపాక్షి పురం గ్రామంలో లక్కవాయి కి మందు త్రాగడానికి వస్తున్న తరుణంలో కైగల్ బ్రిడ్జ్ పై టాటా ఏ సి,ఎర్టిగా కార్ ఎదురెదురుగా ఢీ కొనడం జరిగింది .ఈ ప్రమాదంలో కార్ లో వస్తున్న సంగీతా సింగ్ అక్కడిక్కడే మృతి చెందినది, హన్స్ మాన్ సింగ్ పరిస్థితి విషమంగా ఉండటంతో 108 ద్వారా కుప్పం పిఇఎస్ కి తరలించారు. టాటా ఏసిలో వీకోట మండలం వైపు ప్రయాణిస్తున్న దేవదొడ్డి గ్రామానికి చెందిన గోవిందస్వామి (56) ప్రమాదంలో కాలు ఇరుక్కోని పోయి స్వల్ప గాయాలతో బయట పడటం జరిగింది. పలమనేరు నియోజకవర్గ లోని మండలాల్లో అయ్యప్ప భక్తులకు గురుస్వామిగా కొన్ని సంవత్సరాలు నుండి స్వామి వారి కీర్తనలు చెబుతూ, దీక్ష మొదలు పెట్టినప్పటి నుండి స్వామి వారి భక్తులు శబరిమలైకు వెళ్లే వరకు పూర్తిగా బాధ్యత వహించి స్వామిని ఆ అయ్యప్ప కాపాడాడని మండల కేంద్ర గురుస్వాములు శరణము లు వేడుకొన్నారు.

ఈ ఘటనపై కైగల్ గ్రామస్థుల సంభాషణలి కైగల్ బ్రీడ్జ్ పేరు చెప్పగానే అందరికి గుర్తు వచ్చేది ఒకటి పర్యాటక స్థలం మరొకటి ప్రమాదాల స్థలం గా చెబుతారు. బ్రిటిష్ పరిపాలన కాలం నుండి పురాతన బ్రిడ్జ్ ఉన్నది,ఆ బ్రిడ్జ్ మరమ్మతులకు నోచుకోని ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరిగి,సంఘటన స్థలంలో కొన్ని ప్రాణాలు పోతే,ఆసుపత్రిల్లో కొట్టుమిట్టాడుతూ మరణం పొందిన వారు ఎంతో మంది ఉన్నారన్నారు. ఈ బ్రిడ్జ్ నుండి విముక్తి ని ప్రసాదించు దేవుడా అన్న తరుణంలో గత ప్రభుత్వ ప్రతి పాదనలో రోడ్డు విస్తరణ చేపట్టి మలుపులు స్వస్తి పలకాలని శ్రీకారం చుట్టారు.ఆదేవిధముగా కర్ణాటక ఎగువ ప్రాంతాల నుండి వచ్చే నీరును స్టోర్ చేసే విధముగా అనకట్టను నిర్మించాలి,ఈ నీటిని వేసవి కాలంలో రైతన్నల పంట పొలాలకు వినియోగించే లా ప్రతి పాదనాలను మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి అధిష్టానం దగ్గరికి తీసుకెళ్లి శిలాఫలకం కు శ్రీకారం చుట్టారు, కానీ ప్రభుత్వం మారినా తరువాత పాత బ్రీడ్జ్ కు స్వస్తి పలికి నూతన బ్రిడ్జ్ ను ఏర్పాటు చేసి స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ, వీకోట ,బైరెడ్డిపల్లి, పలమనేరు, పెద్దపంజాని, గంగవరం మండలాల వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ఉన్నత ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభోత్సవం నిర్వహించారు. నూతన బ్రీడ్జ్ ఏర్పాటు దశ నుండి ప్రమాదాల నివారణ కొద్దీ సర్దుమణిగిందని చెప్పవచ్చు,ఈ మధ్యకాలం వాతావరణ పరిస్థితులు, వాహనాల వేగవంతం, బ్రిడ్జ్ పై విద్యుత్ దీపాలు లేకపోవడం,ప్రమాధపు అంచుల్లో ట్రాఫిక్ నిబంధనల సూచికలు లేకపోవడం, వేగవంతం తగ్గించడానికి బాటికెట్లు వంటి లోపం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటి అడ్డుకట్టుకు సంబంధిత అధికారులు సంఘటన స్థలంలో పనులు ముమ్మరం చేయాలని కైగల్ గ్రామస్థులు కోరుతున్నారు.ఎన్. ఐ వెంకట నరసింహులు రోడ్డు ప్రమాదాలు పట్ల తీసుకొంటున్న జాగ్రత్తలు. మండల కేంద్ర ప్రజలు రక్షణ శాఖ తీరుపై స్పందన ఏమున్నది.బాధ్యతలు చేపట్టినప్పటి నప్పటి నుండి మండల కేంద్రంలో రోడ్డు ప్రమాధాలపై ప్రత్యేక దృష్టి సారించడంలో దిట్టగా వ్యవహారించరన్నారు.ప్రమాదాలకు నిలయంగా ఉన్న మలుపులో ట్రాఫిక్ నింబధన సూచికలు అమర్చారు,వచ్చిన కొద్దీ రోజులకే ప్రజల మన్నన పొంది, కర్ణాటక అక్రమ రవాణా ను అరికట్టడంలో దిట్టగా వ్యవహరించారన్నారు.కానీ గుట్టు చప్పుడు కాకుండా మండల కేంద్రంలో అక్కడక్కడ బెల్టుషాపులు దర్శనం అవుతున్నాయి వాటిని కూడ అరికట్టాలని కోరారు. ఆదేవిధముగా శుక్రవారం ఉదయం 6.00 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదం విషియంపై మాట్లాడుతూ ఉదయం మంచు ఎక్కువగా ఉండటంతో ఎదురెదురుగా రెండు వాహనాలు ఢీ కొనడం జరిగిందన్నారు. పిర్యాదు మేరకు రెండు వాహనాల్లో ఇరుకొన్న వ్యక్తులను బయటకు లాగడం జరిగింది.ఇందులో వివాహిత సంగీతా సింగ్ మృతి చెందడం జరిగిందన్నారు.

రోడ్డుపైన గుంపు ఏనుగులు

విశాలాంధ్ర-పలమనేరు : పలమనేరు గుడియాత్తం వెళ్లే రోడ్డు మార్గంలోని ముసలమడుగు గ్రామ సమీపాన గల ఆదివారం రోడ్డుపైన గుంపు ఏనుగులు రావడం చూసి అ మార్గంలో వెళుతున్న ప్రజలు తీవ్ర బయోందలకు గురి అయ్యారని రైతు సంఘం నాయకుడు ఉమాపతి నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకుడు ఉమాపతి మాట్లాడుతూ.... గత కొన్ని ఏళ్లగా ఈ ప్రాంతంలో రైతుల పండించే పంటలను ధ్వంసం చేస్తూ అపార నష్టం కలిగిస్తూ ఉన్నాయని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి ఎమ్మెల్యే వెంకటే గౌడకి కలెక్టర్ కు లికిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. కానీ అటవీ శాఖ అధికారులు ఏనుగుల వంపులను అటవీ ప్రాంతంలోకి మళ్లించేందుకు ట్రాకర్స్ వారిని ఏర్పాటు చేయడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ రైతులకు కలిగిస్తున్న నష్టపరిహారం మాత్రం అంతంత మాత్రంగానే ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మహిళలు దిశ యాప్ పై అవగాహన కలిగి ఉండాలి
దిశ అవగాహన కమిటీ రాష్ట్ర కార్యదర్శి

విశాలాంధ్ర - గూడూరు : ప్రతి ఒక్క మహిళ దిశ యాప్ పై అవగాహన కలిగి ఉండాలని, విపత్కర పరిస్థితుల్లో మహిళల రక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని దిశ అవగాహన కమిటీ రాష్ట్ర సెక్రటరీ ఎన్. అరుణ అన్నారు. గూడూరు పట్టణంలోని షాదీ మంజిల్ లో మహమ్మదీయన్ వెల్ఫేర్ నెట్వర్క్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రి, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దిశా అవగాహన కమిటి రాష్ట్ర సెక్రటరి హాజరయ్యారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ సమాజంలో దురదృష్టకర సంఘటనలు చూస్తూ ఉన్నామని, మహిళల రక్షణకు ప్రభుత్వం దిశ యాప్ ప్రవేశపెట్టిందని అన్నారు. దీన్ని ప్రతి ఒక్కరు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ మహమ్మదియన్ వెల్ఫేర్ నెట్వర్క్ సంస్థ ప్రతి సంవత్సరం స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు. పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. మహమ్మదీయన్ వెల్ఫేర్ నెట్ వర్క్ గౌరవాధ్యక్షులు షేక్. రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ముస్లింలలో అక్షరాస్యతా శాతం చాలా తక్కువగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం మైనారిటు స్కాలర్ షిప్ లు, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉపకార వేతనాలను రద్దు చేసిందన్నారు. మైనారిటీలు ఇంకా కసిగా, పట్టుదలగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్, అధ్యక్షులు మహబూబ్ బాషా, సలహాదారులు ఎండీ. అబ్దుల్ రహీం, షేక్. కాలేషా, షానవాజ్, ఎండీ. రవూఫ్, రఫీ, బాబర్, సయ్యద్ గఫూర్, ఎండీ. అన్వర్ బాష, షేక్ షబ్బీర్, ఖాదర్ బాష, యస్థాని, సంధాని, అప్సర కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

గఫూర్ కు ఘన సన్మానం

విశాలాంధ్ర - గూడూరు : మహమ్మదీయన్ వెల్ఫేర్ నెట్వర్క్ ముస్లింల సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం గూడూరు పట్టణంలోని షాదీ మంజిల్ లో ఆదివారం తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు వైస్ చైర్మన్ గా గూడూరు పట్టణ షాదీ మంజిల్ చైర్మన్ గా నియమితులైన సయ్యద్ అబ్దుల్ గఫూర్ ను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ముస్లింల అభివృద్ధికి సయ్యద్ అబ్దుల్ గఫూర్ ఎంతగానో పాటుపడ్డాడని మొదటి నుంచి ఆయనకి శ్రమించే గుణం ఉందని అందుకు నిదర్శనంగానే నేడు వివిధ పదవులు పొంది మా ముస్లింలకు సగర్వంగా నిలిచారని కొనియాడారు. సయ్యద్ అబ్దుల్ గఫూర్ మాట్లాడుతూ నన్ను సన్మానించిన ముస్లింల స్వచ్ఛంద సంస్థ మహమ్మదీయన్ వెల్ఫేర్ నెట్వర్క్ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని , ముస్లింల అభివృద్ధికి ముస్లింల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి నా వంతుగా నేను కృషి చేస్తానని తెలిపారు. అందరి సహకారం ఎల్లవేళలా నాకు ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో నెట్ వర్క్ ప్రతినిధులు, ముస్లిం పెద్దలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దాతల దాతృత్వం స్ఫూర్తిదాయకం

గూడూరు రూరల్ సీఐదశరథ రామారావు

విశాలాంధ్ర - గూడూరు : పేదల అవసరాలను గుర్తించి దాతలు చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని గూడూరు రూరల్ సిఐ దశరథ రామారావు అన్నారు. ఆదివారం గూడూరు పట్టణ శివారులోని నెల్లటూరు జనార్ధన్ నగర్ గిరిజన కాలనీలోని 25 గిరిజన కుటుంబాలకు బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆత్మకూరు సురేష్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ దశరథ రామారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా గడ్డు పరిస్థితుల్లో ఉన్న గిరిజనులను గుర్తించి చలి తీవ్రతను తట్టుకోవడానికి బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ నిర్వాహకులు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయన్నారు. గిరిజన కుటుంబాలకు తన వంతు సాయంగా ఏదో ఒకటి చేస్తానన్నారు. అనంతరం సిఐ వారి జీవన విధానంపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు మస్తాన్, మోహన్, అశోక్ వెంకీ, తదితరలు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని వాజ్ పేయి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పలమనేరు : భారతీయ జనతా పార్టీ చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం పట్టణ బిజెపి కార్యాలయం నందు భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ వాజ్పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. పలమనేరు పట్టణ అధ్యక్షులు తాతయ్య స్వగృహం నందు మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో మిఠాయి పంపకం తేనేటి విందు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ప్రముఖులు పట్టణ అధ్యక్షులుఅబ్బారి తాతయ్య భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ నక్క రామచంద్రయ్య,అసెంబ్లీ ఇన్చార్జ్ ప్రభాకర్, బీజేపీ లీడర్ మార్ కొండయ్య, డాక్టర్ పూలే గోవింద స్వామి, ఆంజనేయులు, మనోహర్ గుప్త, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

చిత్తూరు జిల్లా

నాయకుని విడుదల చేయాలంటూ స్టేషన్ ఎదుట టిడిపి నాయకుల ధర్నా

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని పాలెం పల్లి పంచాయతీ పరిధిలో ఉన్న గడదేశి గ్రామానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పల్లెబాట కార్యక్రమంలో భాగంగా విచ్చేస్తుండడంతో వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు మంత్రికి స్వాగతం పలుకుతూ గ్రామంలో తెలుగుదేశం పార్టీ యువత అధికార ప్రతినిధి నవీన్ కుమార్ యాదవ్ సొంత భూమిలో బ్యానర్లు ఏర్పాటు చేస్తూ జెసిబి సహాయంతో వైసీపీ శ్రేణులు టిడిపి నాయకులు నవీన్ కుమార్ యాదవ్ సొంత భూమిలో రోడ్డ వేయదానికి ప్రయత్నించుగా నవీన్ కుమార్ యాదవ్ బ్యానర్లు తొలగించిలని కోరుతూ రోడ్డు ఎందుకు వేస్తున్నారనీ నిలదీయడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ ఏర్పడడంతో పోలీసులు నవీన్ కుమార్ యాదవ్‌ను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది. దీనితో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నాయకులు కార్యకర్తలు నవీన్ కుమార్ యాదవ్కు మద్దతుగా సతీమణి హరితతో కలిసి పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. తమ నాయకుడిని విడుదల చేయాలంటూ టిడిపి శ్రేణులు పోలీస్ స్టేషన్ ఎదుట నినాదాలు చేయడం జరిగింది ఈ సందర్భంగా నవీన్ కుమార్ యాదవ్ సతీమణి హరిత మాట్లాడుతూ తమ భూమిలోనే వైఎస్సార్ సీపీ శ్రేణులు దౌర్జన్యంగా వారి పార్టీ బ్యానర్లను ఏర్పాటు చేసి అక్రమంగా రోడ్డు వేస్తుండగా అడిగినందుకు మా ఇంటిపై మా ఆయన పై వైసీపీ శ్రేణులు దాడి చేయడం జరిగిందన్నారు పోలీసులు మాత్రం దాడి చేసిన వారిని వదిలేసి మా ఆయన నవీన్ కుమార్ యాదవ్ను అరెస్ట్ చేయడం జరిగిందని మా ఆయనను చూపించాలని పోలీస్ స్టేషన్ అధికారు లను అడగ్గా మేము అరెస్ట్ చేయలేదని తెలియజేయడంతో పోలీస్ స్టేషన్ ఎదుట జాతీయ రహదారిపై టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు ఈ మధ్యకాలంలో పోలీసులు వైఎస్సార్ పార్టీకి కొమ్ముకాస్తూ నేరస్తులను వదిలేస్తూ ఇస్తానుసారంగా ప్రవర్తిస్తున్నారు చట్టపరంగా పోలీసులు ఇకనైనా పని చేయాల్సిన అవసరం సమాజంలో ఉన్నదని తెలియజేశారు నియోజకవర్గ పరిధిలో యాదవ సమాజం పై వైసీపీ శ్రేణులు ఇష్టం వచ్చినట్లు దాడులు చేస్తున్నారని మొన్నటికి మొన్న పారిశ్రామికవేత్త రామచంద్ర యాదవ్ ఇంటిపై వైసీపీ శ్రేణులు అందరూ చూస్తుండగానే దాడులు చేశారన్నారు ఈరోజు మా ఆయన పై దాడులు చేశారన్నారు యాదవ్ సమాజం పై వివక్ష చూపుతున్న వైయస్సార్ పార్టీ నుండి ఇప్పటికైనా మేల్కొని యాదవ సంఘం సభ్యులంతా బయటకు రావాలని కోరారు ధర్నా చేస్తున్న టిడిపి నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో ఉంచడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలాజీ రాయల్ శ్రీకాంత్ సుబ్రమణ్యం రాజు సివిరెడ్డి సుధాకర్ యాదవ్ ఎల్ వి రమణ యాదవ్ గిరి ప్రేమ్ కుమార్ నాయుడు సద్దాం నూరుల్లా మోహన్ నాయుడు చిన్న మోహన్ నాయుడు డీకే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపి మిధున్ రెడ్డిని కలిసిన జిల్లావక్ఫ్ బోర్డ్ చైర్మన్

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ అమ్ము కు జిల్లా వక్ బోర్డ్ చైర్మన్ రాజంపేట పార్లమెంట్ సభ్యులు వైఎస్సార్సీపీ లోకసభ పక్ష నేత పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ ఆశీస్సులతో రావడంతో ఆదివారం రోజున జిల్లా వక్ బోర్డ్ చైర్మన్ అమ్ము ఒకటవ వార్డు కౌన్సిలర్ జేఎన్సి నర్సింహులు మర్యాదపూర్వకంగా ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిధున రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న వక్ బోర్డు భూములను ఆక్రమణదారుల నుండి కాపాడాలని వక్ బోర్డు అభివృద్ధి కొరకు పనిచేయాలని సూచించారు. జిల్లా వక్ బోర్డు చైర్మన్ అమ్ము మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం అలాగే రాజంపేటఎంపీ రాష్ట్ర మంత్రి నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని సూచించారు. అలాగే పార్టీని 2024 ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా గెలిచే విధంగా పనిచేస్తానని తెలియజేశారు ఒకటవ వార్డులో వార్డ్ కౌన్సిలర్ జేఎన్సి నర్సింహులు గతం కంటే భిన్నంగా అన్ని విధాలుగా వార్డునుఅభివృద్ధి చేశారని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిత్యవసర ధరలు తగ్గాలంటే చంద్రబాబు రావాలి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: రాష్ట్రంలో నిత్యవసర ధరలు తగ్గాలంటే మళ్ళీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావాలని పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం 102 ఇ రామిరెడ్డి గారి పల్లె, దిగువ పోకల వారి పల్లె, రాజుల పల్లె పంచాయతీ పరిధిలో ఆదివారం ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ మాట్లాడుతూ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలతో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడి పోయిందని పాలనలో అనుభవం ఉన్న టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నదని మళ్లీ సీఎంగా చంద్రబాబు నాయుడు రావాలని అన్నారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను సమగ్రంగా వివరించారు. గ్రామస్తుల నుంచి సమస్యలపై ఆరా తీశారు. ఆయా గ్రామాల్లో చల్లా రామచంద్రారెడ్డి కి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామనాథం నాయుడు, రాజంపేట పార్లమెంటరీ టిడిపి కార్యదర్శిలు సుబ్బారెడ్డి, లెక్కల ధనుంజయ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణమూర్తి నాయుడు, ఉయ్యాల రమణ, కార్యదర్శి బండ్ల రమేష్, నాయకులు కుమార్ రెడ్డి ,మురళి నాయుడు, దేవేంద్ర ,సురేష్, రాజు సుబ్రహ్మణ్యం నాయుడు, కిరణ్,ఆన్సర్ భాష, నూరుల్లా, యుగంధర్, గురు ప్రసాద్ , శ్రీనివాసులు నాయుడు, గుండాల బాబు,నాగరాజు, మదన్, శంకర, రమణ, మునికృష్ణ, సుదర్శన్ నాయుడు, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

వినాయకుని సన్నిధిలో రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్

విశాలాంధ్ర - ఐరాల : స్వయం పరిస్థితి వినాయక స్వామి దర్శనార్థం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ చిన్న తాతయ్య కాణిపాకం విచ్చేశారు. వారిని ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి మరియు ఈవో వెంకటేశు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నిర్మలాదేవి, ఏపీఓ సంధ్యారాణి, ఆలయ పర్యవేశకులు కోదండపాణి, ఇన్స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో ఎంపీపీ

విశాలాంధ్ర - పెద్దపంజాణి : ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆదివారం మండలంలోని శివాడి శంకరయ్య పేట ముత్తుకూరు బట్టన్ రెడ్డి పెద్దపంజాణి పుట్టగానపల్లి రాయలపేట పలు గ్రామాల్లోని అన్ని చర్చల్లో ఘనంగా ప్రార్థనలు నిర్వహించారు .పెద్దపంజాణి మండల ఎంపీపీ ఎస్ రెడ్డప్ప మండలంలోని క్రైస్తవ సోదరీ సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు .గ్రామాల్లోని చర్చికి వెళ్లి ప్రార్థనలు చేసి కేక్ కట్ చేసి స్వీట్లు మిఠాయిలు పంచారు. అనంతరం ఎంపీపీ సన్నిహితులు పొట్టగానపల్లె సుబ్రహ్మణ్యం వారి గ్రామానికి వెళ్లి ఏసుక్రీస్తు జన్మదిన పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పొట్టగానిపల్లె సుబ్రహ్మణ్యం వారి కుటుంబ సభ్యులతో కలిసి నిరుపేదలైన పలు గ్రామస్తులకు బట్టలు బెడ్ షీట్లు ఎంపీపీ చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు .అనంతరం అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఎంపీపీ ఏసుక్రీస్తు ప్రార్థనలు చేస్తూ కరోనా తరుము కోస్తున్న నేపథ్యంలో మండలం రాష్టం దేశంలో కరోనా మహమ్మారి తరిమిస్తూ ప్రజలు సురక్షితంగా ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు బీసీ కాలనీ లోని క్రైస్ట్ చర్చిలో ఆదివారం క్రిస్మస్ వేడుకలను పాస్టర్ ధనరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. క్రైస్ట్ చర్చ్ పాస్టర్ కొత్తపల్లి ధనరాజ్ యేసుక్రీస్తు ప్రార్థనలు చేసి బోధనలను బోధిస్తూ ఇలా ఆయన ప్రేమ కలిగిన దేవుడని, దేవుడు ప్రేమ స్వరూపి అని ప్రజలందరి రక్షించుటకు భూవికి అవతరించాడని అడుగుజాడల్లో నడిపించాలని ప్రేమ కలిగి ఉండాలని క్షమించే గుణం కలిగి ఉండాలని నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించాలన్న బోధనలను ఆలపించి ఆధ్యాత్మికమైన సందేశం ఇచ్చారు. క్రీస్తుకు సంబంధించిన నాటికలు ప్రదర్శించారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహలతో ఆనందించారు. యేసుక్రీస్తు ఆరాధ్య భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని క్రిస్మస్ పండుగ సంబరాలను జరుపుకున్నారు. క్రిస్మస్ పండుగ లో కొత్తపల్లి సుశీల, టైటస్, రీనా, నరసింహులు, ప్రభావతి, సురేందర్ రెడ్డి తదితరులు పండుగ సంబరాల్లో పాల్గొన్నారు.

ప్రజల చెంతకు ప్రభుత్వ కార్యక్రమాలు చేరవేస్తున్నాం:పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలో నాలుగవ రోజు పల్లెబాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర విద్యుత్ భూగర్భ ఘనులు అటవీ శాఖ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం రోజున వర్షం కురుస్తున్నప్పటికీ చంద్రమాకులపల్లి పాలెం పల్లి రాగానిపల్లి చదల పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల్లో పర్యటించడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా ఎంపీపీ భాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి జ్ఞాన ప్రసన్న చంద్రారెడ్డి యాదవ్‌తో కలిసి గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమౌతు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది.కొన్నిచోట్ల టిడిపి నాయకులు వైసిపిలో చేరడంజరిగింది పలు గ్రామాల్లో సచివాలయాలు ఆర్‌బికె కేంద్రాలు హెల్త్ సెంటర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం ద్వారా బడుగు బలహీన వర్గాలకు పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమమే పరమావాదిగా భావించి ప్రజలకు కావలసిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను గడప గడప ద్వారా ప్రజల చెంతకు చేర వేస్తున్నామన్నారు. గ్రామాల్లో ఎక్కడ వెళ్లిన ప్రభుత్వం ద్వారా జరిగిన అభివృద్ధి కనబడుతున్నదని తెలియజేశారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయడంతో పాటు రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసం రీసర్వే చేస్తున్నామని తెలియజేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఒకేప్రాంతం అభివృద్ధి చెందడం వలన కొంతమంది పాలకుల స్వార్థంతో మన ప్రాంత ప్రజలను వెళ్ళగొట్టడం జరిగిందన్నారు.ఆ పరిస్థితి రామన్న రోజుల్లో ఆసన్నం కాకుండా ఉండడం కోసం మా ప్రభుత్వం మూడు రాజధానుల అభివృద్ధికి ముందుకు వెళుతున్నదని తెలియజేశారు. ప్రతిపక్ష పార్టీలు ఇష్టం వచ్చినట్లు తమ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడంతో పాటు సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్కు జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టును మా ప్రభుత్వ ఆయాంలోనే ముందుకు సాగింది తప్ప గత ప్రభుత్వాలు ఏమి చేసింది లేదని విమర్శించారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలికులు జింక చలపతి మూడ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్, రాష్ట్ర జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం, మున్సిపల్ చైర్మన్ హలీం భాష నాయకులు నాగరాజు రెడ్డి ప్రభాకర్ రెడ్డి, జయరాం రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, రాగని పల్లి బాబు రెడ్డి, పెయింట్ శ్రీనివాసులు, కౌన్సిలర్లు అమ్ము నరసింహులు కాళిదాసు ,సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం: చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు

విశాలాంధ్ర - చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నట్లు చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో ఏపీ మొదలియార్ కార్పొరేషన్ ఆత్మీయ సమ్మేళనం సంఘ నాయకులు రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టిని విధంగా నేడు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అనే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. బిసిలు, అందులోనూ! ముదలియార్ కులస్థుల అభ్యున్నతి పట్ల ముఖ్యమంత్రి జగనన్నకున్న చిత్తశుద్ధి అపారమైనదని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో బిసిలకు పెద్దపీట వేయడమే ఇందుకు నిదర్శనమని కొనియాడారు. ఏపి ముదలియార్ కార్పొరేషన్ చైర్మెన్ బుల్లెట్ సురేష్ మాట్లాడుతూ బిసిలకు మేలు చేయాలన్న తపనతోనే జగన్న బిసి కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసారని , అక్కడితో ఆగకుండా వివిధ సంక్షేమ పథకాలలో బిసిలకు పెద్ద సంఖ్యలో లబ్ది చేకూరేలా ప్రణాళికలను అమలు పరుస్తూ ముందుకెళుగున్నారని చెప్పారు అంతే కాకుండా ముదలియార్ చిరకాల కోరికైన ముదలియార్ లను ఓబిసి కేటగిరిలో చేర్చటం , దక్షిణ భారతదేశం లో స్వాతంత్ర్యం కోసం పోరాడి తమ ప్రాణాలను త్యాగం చేసిన మరుదు పాండియన్ సోదరుల విగ్రహ ప్రతిష్ట చిత్తూరు నగరంలో నెలకొల్పాన్న కోరికలను ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళగా సానుకూలంగా స్పందించారని అన్నారు. అనంతరం ముదలియార్ సామజక వర్గంలో సామాజికసేవ చేసిన పలువురు ప్రముఖులను సన్మానించి వారికి నూతన వస్త్రాలను ఎమ్మెల్యే ఇతర అతిధుల చేతుల మీదుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మెన్ శ్రీ భాస్కర్, కార్పొరేటర్లు మురళి, నవీన్ కుమార్, సహదేవన్ , గణేష్, లక్ష్మణస్వామి, కార్పొరేషన్ డైరెక్టర్లు వీర రాఘవులు , శాంతి మల్లిఖార్జున, సుగుణమ్మ, బాలకృష్ణ, చెంచు సుబ్రమణ్యం , ముదలియార్ సంఘం నాయకులు సుందరం, గోపి, జీకే, శివ , యువకులు, మహిళలు పాల్గొన్నారు.

వాలంటీర్ పై కేసునమోదు

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర-వెదురుకుప్పం: పింఛన్ అందించే ముసుగులో బ్యాంక్ సొమ్ము నొక్కేసిన వాలంటీర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోపి ఆదివారం చెప్పారు.వివరాలలోకి వెళితే మండలంలోని తిరుమలయ్య పల్లి పంచాయితీ కొండకిందపల్లి గ్రామానికి చెందిన పలువురు పింఛన్ లబ్దిదారులకు ప్రభుత్వ పింఛన్ ఇస్తూ బ్యాంక్ టిమ్ పరికరం ద్వారా వారి బ్యాంక్ ఖాతా లోని సొమ్ము ను బయోమెట్రిక్ వేసుకుని వాలంటీర్ సుధాకర్ కాజేసేసాడు.ఇదే విషయమై ఈ నెల 17 న విశాలాంధ్ర లో "పింఛన్ల పంపిణీ లో వాలంటీర్ మోసాలు"అన్న శీర్షికన వార్త వెలువడిన విషయం విదితమే.దీంతో ఆ గ్రామంలో సుమారు 10 మంది బాధితుల కు సుమారు 7లక్ష లు వరకు డబ్బులు గ్రామ పంచాయతీ పెద్దల సమక్షంలో తిరిగి ఇచ్చేసినట్లు ప్రచారంలో ఉంది. రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యం లో అతనిపై చర్యలు తీసుకోవడానికి స్థానిక సంబంధిత అధికార యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తున్న క్రమంలో బాధితులు జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించినట్లు తెలిసింది. ఈక్రమంలో ఎట్టికేలకు బాధితురాలు చెల్లెమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

క్రిస్మస్ వేడుకల్లో ఎంపీపీ

విశాలాంధ్ర - పెద్దపంజాణి : ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆదివారం మండలంలోని శివాడి శంకరాయలపేట ముత్తుకూరు బట్టం దొడ్డి పెద్దపంజాణి పొట్టగాని పల్లి రాయలపేట పలు గ్రామాల్లోని అన్ని చర్చల్లో ఘనంగా ఏసుక్రీస్తు ప్రార్థనలు నిర్వహించారు పెద్దపంజాణి మండల ఎంపీపీ ఎస్ రెడ్డప్ప మండలంలోని క్రైస్తవ సోదరీ సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు గ్రామాల్లోని చర్చికి వెళ్లి ప్రార్థనలు చేసి కేక్ కట్ చేసి స్వీట్లు మిఠాయిలు పంచారు అనంతరం ఎంపీపీ సన్నిహితులు పొట్టగానపల్లె సుబ్రహ్మణ్యం వారి గ్రామానికి వెళ్లి ఏసుక్రీస్తు జన్మదిన పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పొట్టగానిపల్లె సుబ్రహ్మణ్యం వారి కుటుంబ సభ్యులతో కలిసి నిరుపేదలైన పలు గ్రామస్తులకు బట్టలు బెడ్ షీట్లు ఎంపీపీ చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఎంపీపీ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రార్థనలు చేస్తూ కరోనా తరుము కోస్తున్న నేపథ్యంలో మండలం రాష్టం దేశంలో కరోనా మహమ్మారిని తరిమి వేసి ప్రజలను సురక్షితంగా ఆరోగ్యంగా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు ఆయన

గణనాధుని సేవలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభువసిద్ధి వినాయక స్వామి దర్శనం కోసం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి నాగార్జున కాణిపాకం విచ్చేశారు. వారిని ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి స్వాగతం పలికి, స్వామి వారి ప్రత్యేక దర్శనం కల్పించారు. వేద పండితుడిచే ఆశీర్వాదం, స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధనంజయ నాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఐరాల : తవణంపల్లి మండలం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ధనుంజయ నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ0 రాష్ట్ర అధికార పార్టీ ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ మరియు టిడిపి నాయకులు సునీల్ కుమార్ చౌదరి, మధు కుమార్ యాదవ్, జైపాల్, పాల్గొని కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.

గో సంరక్షణ ట్రస్ట్‌కి విరాళం

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు గల గో సంరక్షణ ట్రస్ట్ కి 5,65,000 రూపాయలు చెన్నై వాస్తవ్యులు ఎన్ఆర్ఐ కామేశ్వర శ్రీనివాస్ డిడి. రూపంలో ఆలయ ఏ ఈవో విద్యాసాగర్ రెడ్డి దగ్గర అందజేశారు. దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కరుణామయుని జన్మదినం

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: కరుణామయుని జన్మదినమైన క్రిస్మస్ పండుగను ఆదివారం మండల పరిధిలోని పలు గ్రామాలలో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నల్లగాంపల్లె ,కరిడి వారి పల్లె ,రాగిమాన పెంట, తుంబ కుప్పం, ముంగర మడుగు, బంగారుపాళ్యం, మాధవ నగర్, జంబు వారి పల్లె తదితర గ్రామాలలోని చర్చలను సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆదివారం ఉదయం పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పలువురు దాతలు నిరుపేదలకు వస్త్ర , నిత్యవసర వస్తువుల దానాన్ని చేశారు.

బిజెపి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - ఐరాల : ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతిని ఘన విజయం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ ఆడపడుచుల కానుక పథకం 12వ విడత కార్యక్రమం పెరుమాళ్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో చిత్తూరు నాగరాజు సహాయ సహకారాలతో సుబ్రమణ్య యాదవ్ మరియు శేఖర్ రెడ్డి సూచనలతో పేద మహిళలను ఆదుకుంటున్న నరేంద్ర మోడీ గారి ఆడపడుచుల కానుక పథకం ఐరాల మండలం వైయస్ గేటు నందు 12వ విడత సందర్భంగా 300 మంది పేద మహిళలకు దుప్పట్లు పంపిణీ జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా జాతీయ ఉపాధ్యక్షుడు సురేష్ కుమార్ రెడ్డి మరియు మాజీ మహిళా మోర్చా కర్నూల్ జిల్లా అధ్యక్షురాలు అరుణ రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో హేమచంద్రారెడ్డి, మార్కొండ రెడ్డి, లక్ష్మీప్రసాద్,మురగయ్య పాల్గొన్నారు.

మద్యం మత్తులో నిప్పంటించుకొన్న యువకుడు

గాయాలతో పలమనేరు ఏరియా ఆస్పత్రికి తరలింపు

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి: మండలం లోని కామినేపల్లి గ్రామానికి చెందిన మొగిలప్ప గడిచిన సంవత్సరంలో యాక్షిడెంట్ లో ప్రాణాలు కోల్పోవడం జరిగింది. అప్పటి నుండి అతని కుమారుడు రమేష్(26) ఇంటి దగ్గరే వ్యవసాయం చేసుకొంటూ తాగుడుకు బానిస కావడం జరిగింది. మద్యం ఎక్కువ తాగడంతో సీసా లోని మద్యం ను ఒంటిపై పోసుకొన్నాడు, వెంటనే బీడీ తాగాలని నిప్పంటించాడు. నిప్పు మద్యంతో తడిసిన దుస్తులు,శరీర భాగాలకు తగలడంతో మంటలు చెలరేగి తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు హుటాహుటిన పలమనేరు ఏరియా ఆస్పత్రికి తరలించారు.మెరుగైన వైద్యం కోసం శనివారం మధ్యాహ్నం తిరుపతి కి తరలించినట్లు సమాచారం.

సుమో -బొలెరో వాహనాలు ఢీ

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : మండల కేంద్రమైన బైరెడ్డిపల్లి లో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో సుమో బులోరా వాహనాలు ఢీకొని సుమో బోల్తా పడింది. ఈ ఘటనలో సుబోలో ప్రయాణిస్తున్న ఏడు మందిగాయ పడ్డారు. ఈ ప్రమాదంలో రోడ్డు పక్కనే ఉన్న హెూటల్ లోకి బొలెరో దూసుకెల్లడంతో అక్కడ కొద్దిమంది గాయపడ్డారు. కుప్పం నుండి మదనపల్లి కు వెళ్తున్న బొలోరో రామసముద్రం నుండి కుప్పం వెళ్తున్న సుమోను ఢీకొనడంతో ఈ సంఘటన జరిగింది. గాయపడిన క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు వాహనాలు వేలం

విశాలాంధ్ర - గంగవరం:మండలంలో వివిధ అక్రమ వ్యాపారం లో పట్టు బడిని వాహనాలు స్థానిక పోలీస్ స్టేషన్లో వేలం వేస్తున్నట్లు ఎస్ ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. వాహనాలు వేలంలో పాడ దలిచిన వారు ఉదయం 9.గంటలకు రూ.5000వేలు ధరావతు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం వై.యస్ గేట్ చర్చ్ నందు ఆదివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విశ్వాస ప్రార్థన మందిరం నందు అవార్డు సంస్థ డైరెక్టర్ రవి ,కోళ్ళపల్లె ప్రదీప్ మరియు పాస్టర్ పాల్ రాజ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఆశీర్వాదకరంగా నిర్వహించి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన వస్త్రాలను అక్కడ ఉన్న 200 మంది విశ్వాసులు మహిళలు,యాచకులకు అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వాసులు, మహిళలు, యాచకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శాంతి సందేశం ఏసు జననం

విశాలాంధ్ర - కార్వేటి నగరం: ఏసు జననం సర్వ సృష్టికి ఓ శాంతి సందేశ˘మని, ఏసు ఆగమనం మానవాళికి ఓ శాంతి దూత రాక అని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. బేతేల్ షారోన్ చర్చిలో ఆదివారం ఫాస్టర్ ఆశీర్వాధం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎంపీపీ క్రిస్మస్ కేక్కు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రదర్శిం చిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ఆర్తుల కన్నీళ్లను, ప్రజల పాపాలను తన రక్తంతో కడిగి పరిశుద్ధులను చేసేందుకు దేవుని సువార్తను మోసుకొచ్చిన దేవుడు ఏసు అని అన్నారు. అలాగే పలువురు మాట్లాడుతూ ఏసు ప్రభువు యొక్క శాంతి మార్గాలను వివరించారు. పేదలకు అన్నదానం చేశారు. అనంతరం ఫాస్టర్ ఆశీర్వాదం మాట్లాడుతూ చర్చి అభివృద్ధికి నిత్యం కృషి చేస్తూ ప్రతి ఏటా 50 కేజీల కేక్కు విరతణ చేస్తున్న మాజీ జడ్పీటీసీ శ్రీరాములునాయుడు కుటుంబానికి మేము ఎప్పుడూ రుపడి ఉంటామని తెలిపారు.అలాగే కార్వేటినగరంలోని ఫాస్టర్ సరోజనిదేవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యేహెూవా ఈరే కార్నర్ స్టోర్ చర్చిలో కూడా క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అదే విధంగా సీఎస్ఎస్ఐ, అల్లాగుంట సీఎస్ఎస్ఐలతో పాటు పలు గ్రామాల్లో ఉన్న చర్చిలలో క్రిస్మస్ వేడుకులను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ధనంజయవర్మ. పట్టణ మహిళా అధ్యక్షురాలు మోహనకుమారి, బాబు,సర్పంచ్ దొరస్వామి, ఉప సర్పంచ్ శేషాద్రి, ఆనంద్, చెంగయ్య. గోవిందస్వామి, మొగిలయ్య, పలువురు పాల్గొన్నారు.

బోయకొండలో భక్తుల రద్దీ

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మను దర్శించుకోవడానికి వర్షం సైతం లెక్కచేయకుండా క్యూ లైన్ లందు భక్తులు బారులు తీరారు ఆదివారం సెలవు రోజు కావడంతో మహిళలు చిన్నపిల్లలు అధిక సంఖ్యలో బోయకొండ చేరుకున్నారు ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు భక్తులకు తీర్థప్రసాదాలు అందరికీ అందేలా ఈవో చంద్రమౌళి సిబ్బందిని హెచ్చరించి పకడ్బందీ మీదింటి శంకర్ నారాయణ పాల్గొన్నారుగా క్యూలైన్ నందు ఉండేలా అందరికీ ఆదేశాలు చైర్మన్ ఇచ్చారు .

విరుపాక్షమ్మఆలయంలో ధనుర్మాస పూజలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల ముల్లంగి వారి పల్లె విరుపాక్షమ్మ ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అర్చన పూజలు జరిపి నైవేద్యం సమర్పించారు. అనంతరం కుంకుమార్చన జరిపారు. అర్చకులు మల్లేష్ భరద్వాజ్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

వినాయక స్వామికి విరాళం

విశాలాంధ్ర- ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నకు పెద్ద వెండి పళ్ళెములు రెండు సుమారు మూడు కిలోల 300 గ్రాములు బరువు గల విరాళం, 2,50,000 రూపాయలు ఒకే కుటుంబానికి చిన్న తాతయ్య గుంటూరు వాస్తవ్యులు దామోదర్ నాయుడు మరియు ఆలయ అధికారులకు అందజేశారు. వీరికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈవో వెంకటేశు, ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు కార్పొరేషన్ ఎంహెచ్వోగా లోకేష్

విశాలాంధ్ర - చిత్తూరు : చిత్తూరు నగరపాలక సంస్థ ఎంహెచ్వో గా డా.పి లోకేష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. శాంతిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా ఉన్న డా.పి లోకేష్ ను నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన ఆదివారం నగరపాలక కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

సీపీఐ చరిత్ర అంతా పోరాటాలు,త్యాగాలు -సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పిలుపు

విశాలాంధ్ర - తిరుపతి : భారత కమ్యూనిస్టు పార్టీ 97 సంవత్సరాలు పూర్తి చేసుకుని 98వ సంవత్సరంలోకి అడుగిడపో తోంది. మరొక మూడు సంవత్సరాలల్లో మనం మన ప్రియమైన కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవం జరుపుకోబోతున్నాం. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆ ఆ తర్వాత దేశ దేశ ప్రజల సామాజిక, రాజకీయ, ఆర్థిక హక్కులకోసం సుదీర్ఘమైన గర్వకారణమైన పోరాటాలు అనేకం.నడిపింది. మన పార్టీ అని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ఆదివారం ఒక ప్రకటనలో కొనియాడారు ప్రపంచంలోని అనేకానేక ఇతర పార్టీలలాగా 1917లో ఇతర కమ్యూనిస్టు 'జరిగిన మహావిప్లవం స్ఫూర్తితో దేశంలో కమ్యూనిస్టు పార్టీని నిర్మించుకున్నాం. 1925కు ముందు కమ్యూనిస్టుపార్టీ ఏర్పాటుకు విదేశాలలో కొన్ని అయితే విస్తృతం కాలేదు. విప్లవకారులైన యువకులు ఈ ప్రయత్నాలు ఈ ప్రయత్నాలు జరిగాయి. చేశారు. కానీ అవి విజయవంతం కానందున 1925 డిసెంబర్ 26 మనం భారతదేశంలో ఇప్పటికే కమ్యూనిస్టు అభిప్రాయాలు కలిగిన వారు దేశం నలుమూలల నుంచి కాన్పూర్ లో సమావేశమై భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావాన్ని ప్రకటించారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు రమ్యూనిస్టులను అరెస్టుచేసి అనేక తప్పుడు కేసులు బనాయించి దశాబ్దాల పెట్టారు. - సీపీఐ సుదీర్ఘమైన పోరాటాలతో సాగింది. స్వాతంత్ర్యం తరువాత ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంటులో పనిచేసింది. వాస్తవానికి ఎన్నికలకు ఎక్కువ సమయం పార్టీ ఈ విజయాలు సాధించడానికి లేకపోయినా. ప్రధానమైన కారణం దేశవ్యాపితంగా అనేక పోరాటాలు సాగించడమే. సంస్థానాల విలీనంలో ప్రధాన పోరాట భారతదేశంలో ప్రధాన పోరాటపాత్ర కమ్యూనిస్టుంది. "అతి పెద్దదెన పెద్దదైన వైజాం సంస్థానం అత్యంత నికృష్ట పరిస్థితుల్లో ఉంది. వెట్టిచాకిరి, దోపిడీ, లక్షలాది ఎకరాల భూ కేంద్రీకరణ ప్రజలను తీవ్ర దారిద్ర్యానికి గురిచేసింది. సీపీఐ నాయకత్వం మాత్రమే మహత్తర తెలంగాణ. తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం జరిపించింది. అలాగే కేరళలో పొన్నప్రవాయలార్ పోరాటం నాయకత్వంలోనే జరిగింది. మణిపూర్లో రాచరికానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల కమ్యూనిస్టుల నాయకత్వాన సాయుధ పోరాటం జరిగింది. ఇవి కాక అనేక ఇతర వాచానికి ఉద్యమంతో కలిసి పోరాడింది. బ్రిటిష్ 1. వ్యతిరేకంగా మహోకం 'మహోత్తర ఉద్యమాలు నడిపింది. శ్రామికులను సమీకరించి యూనియన్లు ఏర్పాటుచేసి వారి : వారి హక్కులకోసం, ఎనిమిది గంటల పనిదినంకోసం, వేతనాలకోసం, న్యాయబద్ధమైన సామాజిక భద్రత కోసం పోరాడింది.. ఉద్యోగ భద్రత, విద్యార్థిసంఘాలు : ఏర్పాటుచేసి ఉద్యమాలు నిర్వహించింది. రైతుసంఘాల ద్వారా దున్నేవాడికి భూమి కోసం న్యాయమైన ధరల కొరకు పోరాటాలు చేపట్టింది. మహిళాసంఘాల ద్వారా.. వారిలో చైతన్యం పెంపొందించి వారికి హక్కులు, సమాన వేతనాలు, తదితర అనేక సమస్యలపై పోరాడింది. అందువల్లే స్వతంత్ర భారతదేశంలో కమ్యూనిస్టుపార్టీ ఒక ముఖ్యమైన రాజకీయ పార్టీగా గుర్తింపు పొందింది. పార్టీ ప్రధానంగా స్వతంత్ర ప్రజాసంఘాలను నిర్మించి, వాటి ద్వారా ప్రజాసమస్యల మీద పోరాటాలు నడిపింది. 1936నుంచి ప్రధాన కార్యదర్శిగా ఉన్న పీసి జోషి నాయకత్వాన ప్రజాసంఘాలు పెరిగి విస్తృతమై పార్టీ నూతన ప్రాంతాలకు విస్తరించింది. దేశంలో అత్యంత ప్రతిష్ట పొందిన గొప్ప రచయితలు, కవులు, మేధావులు, శాస్త్రజ్ఞులు లాంటి వారంతా కమ్యూనిస్టు పార్టీ వెనక ఉండి ఉద్యమాన్ని బలోపేతం చేశారు. కమ్యూనిస్టు పార్టీ పుట్టుక నుంచి అనేక రకాలైన తప్పుడు ఆరోపణలకు 6. గురైంది. విదేశీ సిద్ధాంతమని, విదేశీ ఏజెంట్లు విదేశీ డబ్బులతో పనిచేస్తారని తదితర తప్పుడు ప్రచారాలు చేశారు. కమ్యూనిస్టులు కుటుంబవ్యవస్థను నమ్మరని, దేశం నాశనం అవుతుందని ప్రచారాలు చేశారు. వీటికి తమ పోరాటాలద్వారా కమ్యూనిస్టు పార్టీ జవాబు చెప్పింది. ఈ పారాలు పి. గాంధీ మధ్య లేఖలు రకమైన ఆరోపణలకు స్పష్టమైన జవాబులు చెప్పింది. ఆ తర్వాత కాలంలో పార్టీ అనేక ద ఉంది. పార్టీ నష్టపోం ఇబ్బందులకు, చీలికలకు గురైంది. నష్టపోయింది. దేశవ్యాప్తంగా నిస్తులు వేరువేరుగా, పర్యంగా పోరాటాలు సాగిస్తూ వచ్చారు. కేరళ, కమ్యూనిస్టులు పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్రాలలో కమ్యూనిస్టు ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అంతేకాకుండా మన నినాదాలు ఇతర బూర్జువా పార్టీలు అంగీకరించాల్సి వచ్చింది. సంపూర్ణ స్వాతంత్ర్యం అనే నినాదం ముందుగా సీపీఐ ఇచ్చింది. దున్నేవాడికే భూమి నినాదాన్ని కాంగ్రెస్పార్టీ దొంగిలించి తమ నినాదంగా మార్చుకుంది. మన పార్టీ దేశవ్యాప్తంగా అధికారంలోకి రాకపోయినా, మన డిమాండ్లను ప్రభుత్వాలు అంగీకరించాల్సి వచ్చింది. భూసంస్కరణలను ప్రభుత్వాలు అరకొరగానైనా అమలు చేయాల్సి వచ్చింది. కార్మికులకు ఎనిమిదిగంటల పనిదినం, ఉద్యోగ భద్రత, పెన్షన్లు, సంక్షేమ కార్యక్రమాలు తదితరాలు కమ్యూనిస్టుల పోరాటాల వల్లనే సాధించడమైంది. దేశంలో దోపిడీ చరిత్ర.. ఉన్నంతకాలం వద్ద పోరాటాలు తప్పవు. వాటిని నడపడానికి కమ్యూనిస్టు పార్టీ తప్పకుండా ఉంటుంది. అందుకే కమ్యూనిస్టు ఉద్యమాన్ని "ఫీనిక్స్ మూవ్మెంట్"గా సుప్రసిద్ధ జర్నలిస్టు ఒక గ్రంథం రాసాడు. గ్రీకు పురాణాల ప్రకారం ఫీనిక్స్ పక్షి చనిపోయినా, జుల్చి బూడిద చేసినా మళ్లీ సజీవంగా బైటకొస్తుందని నమ్మిక, అది సజీవమైందని అర్థం. దానిని మనం రుజువుచేయాలి.ఈ 97వ వార్షికోత్సవం సందర్భంగా మనం మన పార్టీని ఎలా బలోపేతం చేసుకోవాలో చర్చించుకోవాల్సిన సమయం అసన్నమైంది. దేశంలో ఆర్ఎస్ఎస్ నియంత్రణలోని బీజేపీ ఫాసిస్టు పాలన సాగిస్తున్నది. అని ఇందుకోసం 97 సంవత్సరాల పూర్తి చేసుకొని 98 వ సంవత్సరం అడుగు పెడుతున్నటువంటి సిపిఐ ఆవిర్భావ దినోత్సవం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఎర్రజెండాలతో రెపరెపలాడే విధంగా ఎగరవేయాలని పార్టీ సభ్యులు పిలుపునిచ్చారు.

ఆరోగ్య, ఆహార రక్షణ రాష్ట్ర సమన్వయకర్తగా హరీష్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, ఆహార సేఫ్టీ (హెల్త్ అండ్ ఫుడ్ రక్షణ) సమన్వయకర్తగా శ్రీకాళహస్తికి చెందిన హరీష్ రెడ్డిని నియమించారు. విజయవాడలో శనివారం జరిగిన ఎన్ సీఆర్ సీ వేడుకల్లో హరీష్ రెడ్డికి న్యాయమూర్తి సూర్య భాస్కరం, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మన్ నాగేశ్వరరావు, నియామక పత్రం అందజేశారు. ఈయన రెండేళ్ల పాటు ఈ పదవి లో కొనసాగుతారు. హరీష్ రెడ్డి 108 వాహన పైలెట్ గా అందరికీ సుపరిచతులు. కొవిడ్ వేళ ఈయన సేవలు అక్షరాల్లో చెప్పలేం. ప్రాణాలకు తెగించి కొవిడ్ బాధితులకు సేవలు అందించారు. ఇక ఐదేళ్లకు పైగా శ్రీకాళహస్తిలో 108 పైలెట్ గా ఈయన ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఈ సేవలను గుర్తించి జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వారు హరీష్ రెడ్డికి ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా పలువురు హరీష్ రెడ్డికి అభినందనలు తెలియచేశారు. ఈయన భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని కోరుకున్నారు.

సిఫారసు అయినా టికెట్లు తీసుకోవాల్సిందే

-దేవదాయశాఖ కమిషనరు ఆదేశాలు



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనానికి సిఫారసు మీద వచ్చినా తప్పకుండా టికెట్లు తీసుకోవాల్సిందేనని రాష్ట్ర దేవదాయశాఖ కమిషనరు హరి జవహర్ లాల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు శనివారం శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి చేరాయి. ఇకపై ప్రముఖులు, వారి కుటుంబ సభ్యులు ఆరు మందికి మాత్రమే ఉచిత దర్శనానికి అనుమతిస్తారు. మిగిలిన వారు తప్పకుండా టికెట్టు కొనుగోలు చేసి దర్శనానికి వెళ్లాలి. అదేవిధంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు వారి కుటుంబ సభ్యులు ఆరు మందికి మించకుండా టికెట్ లేకుండా రోజుకు ఒకసారి మాత్రమే దర్శనానికి అనుమతిస్తారు. మిగిలిన వారు టికెట్ కొనుగోలు చేయాలి. రోజుకు ఒకసారి మించి దర్శనానికి వెళ్లే ధర్మకర్తల మండలి సభ్యుల కుటుంబ సభ్యులు కూడా టికెట్టు కొనుగోలు చేయాల్సిందేనని కమిషనరు తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ఇటీవల కాలంలో దళారుల సంఖ్య పెరిగి పోయాయని ఫిర్యాదులు అందడంతో దేవదాయశాఖ ఉన్నతాధికారులు ఈ స్పష్టమైన ఆదేశాలు పంపారు. దేవదాయశాఖ కమిషనరు పంపిన ఉత్తర్వులు ముక్కంటి ఆలయంలో చర్చనీయాంశంగా మారాయి. ఈ ఆదేశాలు ఎంతవరకు అమలు చేస్తారో వేచి చూడాల్సి ఉంది.

పలకరింపులు.. పరామర్శలు

- పార్టీ నేతల ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యే చెవిరెడ్డి పరామర్శ

విశాలాంధ్ర-తిరుపతి: చిన్నగొట్టిగల్లు మండలంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదివారం పర్యటించారు. ఇటీవల కాలంలో మృతి చెందిన ఆత్మీయులకు అంజలి ఘటిస్తూ ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా చినిగేపల్లికి చెందిన సీడీసీఎంఎస్ ఛైర్మన్ సహదేవ రెడ్డి సోదరుడు సామకోటి రామ చంద్రారెడ్డి కర్మక్రియలకు హాజరై ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పరామర్శిం చారు. అదే గ్రామంలో నివాసముంటున్న మాజీ సింగిల్ విండో ఛైర్మన్ బీజీ ఎర్రంరెడ్డి మృతి పట్ల తన సంతాపం వ్యక్తం చేసి ఆ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం కోడెకుమ్మరపల్లికి చేరుకుని వైసీపీ సీనియర్ నేత రఘునాథరెడ్డి తల్లి ముని లక్ష్మమ్మ ఇటీవల మరణించటం పట్ల విచారం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ తర్వాత దీనదార్ పల్లికి చేరుకుని భాకరాపేట ఎమ్మెల్యే కార్యాలయంలో పనిచేసే పీఆర్వో షాదిక్ తండ్రి షేక్ షబ్బీర్ (58) భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చివరగా తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట పంచాయతీ ఉప్పరపల్లికి చెందిన పాదిలి వెంకట రామయ్య మృత దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి ఆ కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

ఆత్మీయ పలకరింపుతో పార్టీ నేతల్లో సంతోషం

వైసీపీ నేతలు, కార్యకర్తల కుటుంబాల్లో జరిగిన విషాద సంఘటనలు తెలుసుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రతి ఒక్క నాయకుడిని ఆప్యాయంగా పలుకరించారు. దీంతో పార్టీ నేతలు ఉత్సాహంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి వెంట నడుస్తూ స్థానిక సమస్యలపై చర్చించారు. గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు.

ఘనంగా మాజీ ప్రధాని వాజపేయ 98వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో రాజకీయ భీష్మపితామహుడు, అజాతశత్రువు భారతదేశ ముద్దుబిడ్డ, భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి 98 వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. వాజపేయి 98 వ జయంతిని పురస్కరించుకొని పట్టణం లోని బేరివారి మండపం వద్ద, పట్టణ బీజేపీ పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనందకుమార పాల్గొని వాజపేయి భారీ చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి, వారికి ఘన నివాళులు తెలియజేశారు. అనంతరం బిజెపి నాయకులకు, ప్రజలకు మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మహానాయకుడు, మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి దేశ సంక్షేమం కోసం చేసిన సేవలు ఎన్నటికి మరువలేనివి. రాజకీయాలు చేసే వారు చాలా మంది ఉన్నారు కానీ.. సుపరిపాలన అందించే మహానుభావుల సంఖ్య చాలా తక్కువ అని తెలిపారు. సుపరిపాలన ప్రస్తావన వచ్చినప్పుడు మనకు ముందుగా గుర్తుకు వచ్చేది వాజ్పేయి పేరు. భారత రాజకీయాలకు మార్గదర్శకుడు, ఆరు దశాబ్దాల పాటు భారత రాజకీయాల్లో ఆయన పేరు మరువలేనిది. తన దూరదృష్టి, ఆకర్షణీయమైన వ్యక్తిత్వంతో దేశంతో పాటు అంతర్జాతీయ వేదికలపై చెరగని ముద్ర వేశారు అని కోలా ఆనంద్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిలకా రంగయ్య, గరికపాటి రమేష్, మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, సొట్ట సుకుమార్, కూనాటి నాగరాజు, వేదాం కృష్ణయ్య, ప్రజ్ఞశ్రీ, కొండేటి గోపాల్, కుప్ప ప్రసాద్, కన్నా వెంకటేశ్వర్లు, యల్. గోపాల్, మునిరాజ, రాజనాల, వేళవేడు ధర్మయ్య, ఇమిడిశెట్టి మోహన్, కోనేటి అయ్యప్ప, మంచి నీళ్లగుంట గోపాల్, రాజా, యువమోర్చ హరి, భరత్, రవి,నాని, గిరి నంద సాయి, అబ్దుల్లా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ డిప్యూటీఈవో లోకనాథంకు మాతృ వియోగం

ఘనంగా నివాళులు అర్పించిన ప్రముఖులు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుచానూరు పద్మావతి అమ్మ వారి ఆలయ డిప్యూటీ ఈవో మెండు లోకనాథం తల్లి ఎం సుబ్బమ్మ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. గత కొంతకాలంగా ఆమె ఇంటి వద్దనే చికిత్స పొందుతూ ఉండేది. లోకనాథం స్వస్థలం ఏర్పేడు మండలం గుండ్లకండిగ గ్రామంలో సుబ్బమ్మ తీవ్ర అస్వస్థతకు గురై కాలం చెందారు. కాగా అదే రోజు సాయంత్రం ఆమె పార్థీవదేహానికి దహన సంస్కారాలు జరిగాయి. పలువురు ప్రముఖులు హాజరైఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక సర్పంచ్ జయముని దగ్గర ఉండి ఏర్పాటు చేశారు. లోకనాథం క్లాస్మేట్స్ సుకుమార్,మురళి, బివి కేశవులు, దేవరాజులు, స్థానిక నాయకులు గ్రామస్తులు, ఘనంగా నివాళులు అర్పించారు.

ఆదర్శం.. చెవిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి జీవితం

- పార్టీలకు అతీతంగా ప్రజా సేవ ఆయన సొంతం - నివాళులు అర్పించిన మాజీ మంత్రి రఘువీరారెడ్డి.

- ఎమ్మెల్యే చెవిరెడ్డికి మంత్రి రోజా, ఎంపీ రెడ్డెప్ప పరామర్శ- ఆ కుటుంబ సభ్యులకు ప్రముఖుల సానుభూతి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: "రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజా సేవ చేస్తూ అందరికీ మంచి చేసే మనస్తత్వం కలిగిన చెవిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి జీవితం ఎందరికో ఆదర్శం కావాలి" అంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, మాజీ పీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం తుమ్మలగుంటలోని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇంటికి మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డిలతో కలసి చేరుకున్న ఆయన చెవిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అనంతరం సుబ్రమణ్యం రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ క్రమంలో రఘువీరారెడ్డి పై వ్యాఖ్యలు చేశారు.

ఎమ్మెల్యే చెవిరెడ్డికి ప్రముఖుల పరామర్శ

రాష్ట్ర మంత్రి ఆర్ కే రోజా చెవిరెడ్డి ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. అనంతరం చెవిరెడ్డి తల్లి మునిరత్నమ్మను అధైర్య పడవద్దని, ధైర్యంగా ఉండాలంటూ మంత్రి రోజా, మాజీ మంత్రి రఘువీరారెడ్డిలు ఓదార్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి చెవిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సమయంలో తనకు అందించిన సహకారాన్ని గుర్తు చేసుకున్నారు. చివరగా ఆ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంతకు ముందు చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప చెవిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పెన్షన్లు, రేషన్ కార్డుల తొలగింపుపై జనసేన పోరుబాట

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని సుమారు 600 మందికి పెన్షన్లు, రేషన్ కార్డులు ప్రభుత్వం తొలగించిందని గూడూరు జనసేన పట్టణాధ్యక్షులు ఇంద్ర వర్ధన్ విమర్శించారు. ఆదివారం గూడూరు జనసేన పార్టీ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమ్మకు నీరు ఎత్తినట్టుగా గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ ఉన్నారని విమర్శించారు. తక్షణమే ఎమ్మెల్యే చొరవ తీసుకొని అర్హులందరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దీనిపై స్పందించని పక్షంలో నిజమైన లబ్ధిదారులతో కలిసి జనసేన పార్టీ పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఇమ్రాన్, కార్యదర్శులు వంశీ, సహాయ కార్యదర్శులు రాజశేఖర్, రఘు, అర్ఫాన్, కుమార్, సుమన్, ధనుంజయ, సాయి కిరణ్, సాయి కృష్ణ, సంతోష్, శివ, శ్రీను, ధనుష్, వీరమణి, కోటి, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి శ్రీ కోదండ రామస్వామివారి ఆలయం ముస్తాబు

విశాలాంధ్ర - తిరుపతి : జనవరి 2, 3వ తేదీలలో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాలను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం తిరుపతి శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయం ఆలయంలో టీటీడీ ఏర్పాట్లు చేపట్టింది.శ్రీ కోదండరామస్వామి వారి ఆలయంలో జనవరి 2న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువజామున 12.05 నుండి 12.45 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు నిర్వహిస్తారు. 12.45 నుండి 1.30 గంటల వరకు మూలవర్లకు తోమాల, కొలువు తదితర సేవలను నిర్వహిస్తారు. తెల్లవారుజామున 1.30 నుండి రాత్రి 10 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. చలువపందిళ్లు, బారికేడ్లు, క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

పేదలకు దుప్పట్లు, గోధుమ పండి పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : మాతృభూమి కోసం తన జీవితాన్ని త్యాగం చేసి, దేశ అభివృద్ధికి బాటలు వేసి, ప్రపంచానికి భారత్ శక్తిని చాటిన నాయకుడు, దేశ మార్గదర్శకులు, మాజీ ప్రధాని, భారతరత్న, పద్మ విభూషణ్ అటల్ బిహారీ వాజ్ పేయి 98వ జయంతి సందర్భంగా ఆదివారం గూడూరులోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు దుప్పట్లు, దోమతెర,మంకీ క్యాప్, గోధుమ పిండి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ తాజుద్దీన్ మాట్లాడుతూ ఇటువంటి మహనీయుని జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు.

ఘనంగా వాజ్ పేయి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణ బిజెపి కార్యాలయంలో అర్బన్ మండలాధ్యక్షుడు బాల కృష్ణ నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పేయి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . తొలుత వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళల ర్పించారు. అనంతరం అర్బన్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ కేంద్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ పాలనలో అవినీతి, అక్రమాలతో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి బిజెపి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారన్నారు. ప్రధానిగా అటల్ బీహార్ వాజ్ పేయి అనేక నూతన సంస్కరణలను చేపట్టి భారతదేశ కీర్తిని ప్రపంచ నలు మూలలా చాటారాన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ బిజెపి ఉపాధ్యక్షులు శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి కె. నరేంద్ర, కార్యకర్తలు వాసు నాయుడు, ప్రసాద్, అక్బర్, ఎస్. సుభాన్, బి. సాయి పాల్గొన్నారు.

అరసం నాయకుడు మురళికి పితృవియోగం

ఎస్టియు సీపీఐ పరామర్శ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : ఎస్టీయూ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి, రచయిత , అరసం నాయకుడు,యువ శ్రీ మురళి కి పితృవియోగం మండలంలోని కనమణం బేడు గ్రామంలో మురళి తండ్రి కువ్వాకొల్లు సుబ్రహ్మణ్యం అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఆదివారం ఆయన మృతదేహాన్ని ఇతర పార్టీ నాయకులు నివాళులర్పించారు.ఈయన గత కొంత కాలంగా మూత్రపిండాల వ్యాధితో ఆరోగ్యం క్షీణించింది. కుటుంబ సభ్యులు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించారు. వైద్యం చేయించడంలో కుటుంబ సభ్యుల శ్రమ ఫలితం దక్కకపోవడంతో సుబ్రమణ్యం మృతి చెందాడు, ఆయన మృతి చెందడంతో కుటుంబానికి, తీరని లోటు ఏర్పడింది. యువశ్రీ మురళి తండ్రి మృతి చెందాడు అన్న విషయం తెలుసుకున్న నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు గంటా మోహన్, కృష్ణారెడ్డి, ఢిల్లీ ప్రసాద్, కన్నయ్య, రమణారెడ్డి,పవన్ కుమార్ రెడ్డి, యువరాజు,రామచంద్రయ్య, సుధాకర్,విజయభాస్కర్,మల్లికఖార్జున్, గజేంద్ర, శ్రీనివాసులు తదితరుల హాజరయ్యారు,తెలుగు భాషోద్యమ నేతలు సాకం నాగరాజు, వాకా ప్రసాద్ లతో పాటు సి.పి.ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామానాయుడు, సిపిఐ జిల్లా నాయుకుడు కత్తి రవి, జనమాల గురవయ్య, కత్తి ధర్మయ్య, జనార్ధన్, ఉదయ్ కుమార్ ,చలపతి, నవీన్, వైకాపా నాయకులు అజయ్ కుమార్ రెడ్డి, తెదేపా నాయకులు మధునాయుడు తదితరులు నివాళులు అర్పించి యువశ్రీ మురళి ని ఆదరణతో కూడిన మాటలు తో ఓదార్చారు.

కారాకొల్లులో ఆరు మేకలు చోరీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం కారాకొల్లులో ఆరు మేకలు చోరీకి గురైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై తొట్టంబేడు పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తొట్టంబేడు మండలం కారాకొల్లు గ్రామానికి చెందిన నాగరాజు, విమలమ్మ దంపతులు మేకలు మేపుతూ జీవనం సాగిస్తున్నారు. వీరు ఈ నెల 23వ తేదీ శుక్రవారం పగలు మేకలు మేతకు తీసుకెళ్లి రాత్రి ఇంటి వద్ద గల దొడ్లో వాటిని తోలారు. ఆ తరువాత నిద్రకు ఉపక్రమించారు. ఇదే అదనుగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొడ్లో నుంచి ఆరు మేకలను తీసుకెళ్లారు. ఉదయం లేచి దొడ్లో మేకలను పరిశీలించగా ఆరు మేకలు కనపడలేదు. పరిసర గ్రా మాల్లో వెతికారు. అయినా వాటి ఆచూకీ కనబడలేదు. దీంతో వారు తొట్టంబేడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీకి గురైన మేకల విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని బాధితులు చెబుతున్నారు.

చెవిరెడ్డిచే చెక్కు పంపిణీ

విశాలాంధ్ర-తిరుపతి: చంద్రగిరి మండలం ముంగిలిపట్టుకు చెందిన లలితకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన రూ.5లక్షలు చెక్కును ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పంపిణీ చేశారు. లలిత కుమారుడు జగన్మోహన్ చౌదరి ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో ఆసుపత్రిలో చేరిన అతనికి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అండగా నిలిచారు. బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 5 లక్షలు చెక్కును మంజూరు చేయించారు. ఈమేరకు ఆ చెక్కును ఆదివారం బాధితుని తల్లి లలితకు అందజేశారు. దీంతో ఆ కుటుంబం ఎమ్మెల్యే చెవిరెడ్డి, ముఖ్యమంత్రి జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

క్రిస్టమస్ వేడుకల్లో మంత్రి రోజా

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ పరిధిలో ఆదివారం ఉదయం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి శ్రీమతి ఆర్.కె.రోజా సోదరులు రాంప్రసాద్ రెడ్డి క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని పుత్తూరు పట్టణం మండి వీధి లోని సెయింట్ జాన్ లూథరన్ చర్చిలో ఆదివారం క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు సెయింట్ జాన్ లూథెరన్ చర్చ్ చైర్మన్, సభ్యులు మరియు చర్చి ఫాదర్ తదితరులు మంత్రి రాంప్రసాద్ రెడ్డి పుష్ప గుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు.ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని మంత్రి శ్రీమతి ఆర్.కె.రోజా ప్రజలందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు.పేదలకు వస్త్ర దానం చేశారు. చర్చి యొక్క క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం చర్చి ఫాదర్ మంత్రి ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ పుత్తూరు మునిసిపల్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు భోజనం పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : వేములూరి నారాయణ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల దాతృత్వంతో ఆదివారం గూడూరు పట్టణ గమల్లపాలెంలోని మై ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేప్మా, మునిసిపాలిటీ నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతి గృహంలోని నిరాశ్రయులకు మధ్యాహ్నం భోజనం పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో దాతలు, యునైటెడ్ ఫోరమ్ గౌరవాధ్యక్షులు షేక్. ఇబ్రహీం, వసతి గృహ సిబ్బంది కలీమ్, రాహుల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.